# సేవాభారతి – తెలంగాణ

## రి.నెం.3136/90

# వార్షిక నివేదిక : 2020 - 2021

సమాజంలోని అవిద్య, అజ్ఞానం, అనారోగ్యం, అసమానతలను తొలగించి, సమాజాన్ని చైతన్యవంతం చేసి, నవభారత నిర్మాణం కొరకు 30 సం॥లుగా ఆరోగ్యం, విద్య, సామాజిక, స్వావలంబన మున్నగు విషయాలలో వివిధరకాల సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజంలోని నిరాశ్రిత, నిరుపేద మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినవారి సమగ్రాభివృద్ధికి సేవాభారతి కృషి చేస్తున్నది. వరదలు, తుఫాన్లు, భూకంపం వంటి ప్రకృతి భీభత్సాలలో మరియు కరోనా విపత్కర పరిస్థితుల్లో సహాయ పునరావాస సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ ఆపన్నులకు కొండంత అండగా నిలుస్తున్నది. సేవాభారతి స్వయంగా సేవాకార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవాసంస్థలకు సరియైన మార్గదర్శనం చేస్తూ సమాజ సర్వాంగీణ వికాసం కొరకు పాటుపడుచున్నది.

**సేవాభారతి మార్గదర్శనంలో నిర్వహించబడుచున్న వివిధ సేవాకార్యక్రమాలు :**

- **మొత్తం ఉచిత వసతి గృహాలు - 15** — **మొత్తం విద్యార్థులు : 577**

- **నిరాశ్రిత వసతి గృహాలు - 3** — **మొత్తం విద్యార్థులు : 164**

1. వైదేహీ ఆశ్రమం, సైదాబాద్, హైదరాబాద్ - బాలికలు : 82
2. వాత్సల్య సింధు, మౌలాలి, హైదరాబాద్ - బాలురు : 56
3. శ్రీ వివేకానంద ఆవాసం, భైంసా, నిర్మల్‌జిల్లా - బాలురు : 22

- **షెడ్యూల్డ్ కులాలవారి ఉచిత వసతి గృహం - 1** — **మొత్తం విద్యార్థులు : 36**

1. శ్రీ వాల్మీకి ఆవాసం – జగిత్యాల, జగిత్యాల జిల్లా - బాలురు : 36

- **షెడ్యూల్డ్ తెగల (గిరిజన) ఉచిత వసతి గృహాలు - 3** — **మొత్తం విద్యార్థులు : 109**

1. ఏకలవ్య ఆశ్రమం – మంచిర్యాల్, మంచిర్యాల్ జిల్లా - బాలురు : 37
2. శ్రీ వ్యాస ఆవాసం – హన్మకొండ, వరంగల్ జిల్లా - బాలురు : 57
3. వనవాసి వికాస కేంద్రం – బూర్గంపాడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - బాలురు : 15

- **బాల కార్మికుల ఉచిత వసతి గృహం - 1** — **మొత్తం విద్యార్థులు : 77**

1. సాందీపని ఆవాసం, బండమీదిపల్లె, మహబూబ్‌నగర్ - బాలురు : 77

● **మారుమూల గ్రామీణ, నిరుపేద ప్రతిభగల విద్యార్థుల ఉచిత వసతి గృహాలు - 5** **మొత్తం విద్యార్థులు : 120**

| | | |
|---|---|---|
| 1. స్వామి వివేకానంద ఆవాసం, రామాయంపేట, మెదక్ జిల్లా | - | బాలురు : 56 |
| 2. శ్రీ నచికేత ఆవాసం, కిసాన్‌నగర్, నిజామాబాద్ జిల్లా | - | బాలురు : 13 |
| 3. శ్రీ అరవింద ఆవాసం, సూర్యాపేట, సూర్యాపేట జిల్లా | - | బాలురు : 16 |
| 4. శ్రీ వివేకానంద ఆవాసం, కోదాడ, సూర్యాపేట జిల్లా | - | బాలురు : 18 |
| 5. శ్రీ మాధవ ఆవాసం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా | - | బాలురు : 17 |

● **ఇంటర్మీడియట్ మరియు వృత్తివిద్యా విద్యార్థుల వసతి గృహాలు - 2**

**మొత్తం విద్యార్థులు : 22**

| | | |
|---|---|---|
| 1. శ్రీ విద్యారణ్య ఆవాసం, మడికొండ, వరంగల్ జిల్లా | - | బాలురు : 16 |
| 2. సమర్థ రామదాసు ఆవాసం, సారంగపూర్, నిజామాబాద్ | - | బాలురు : 06 |

● **పాఠశాలలు : 5** **మొత్తం విద్యార్థులు : 692**

| | | |
|---|---|---|
| 1. శ్రీ కేశవ శిశుమందిర్, కొల్లంపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా | - | విద్యార్థులు : 418 |
| 2. శ్రీ కేశవ శిశు విద్యామందిర్, కందకుర్తి, నిజామాబాద్ జిల్లా | - | విద్యార్థులు : 121 |
| 3. మాతృశ్రీ ఉచిత పాఠశాల, సారంగపూర్, నిజామాబాద్ జిల్లా | - | విద్యార్థులు : ... |
| 3. శ్రీ వేదవ్యాస పబ్లిక్ స్కూల్, మడికొండ, వరంగల్ జిల్లా | - | విద్యార్థులు : 026 |
| 4. శ్రీ మాధవ విద్యాలయం, బాలాజీనగర్, సికింద్రాబాద్ | - | విద్యార్థులు : 127 |

**కౌశలం సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ :**

ఉద్యోగ సముపార్జనకు, స్వతంత్ర జీవనానికి సాంకేతిక శిక్షణ నేటి ఆధునిక కాలంలో అత్యవసరం. సాంకేతిక శిక్షణను పొందిన వారికి ఆత్మవిశ్వాసంతో, ఆత్మస్థైర్యంతో స్వావలంబన జీవనం సుసాధ్యం. స్వశక్తితో జీవించడానికి కావలసిన వివిధ రకాలైన సాంకేతిక శిక్షణను సేవాభారతి స్థానిక అవసరాలకు అనుగుణంగా రూపొందించి శిక్షణను ఇస్తున్నది.

**మడికొండ, వరంగల్ జిల్లా :** **లబ్ధిదారులు : 18 మంది**

2015 డిసెంబర్ మాసం నుండి గోద్రేజ్ ఒకేషనల్ ట్రైనింగ్ స్కూల్ వారి సౌజన్యంతో రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషనర్, ఎలక్ట్రానిక్ ఒవెన్ మున్నగు గృహోపకరణములలో మూడు నెలల శిక్షణను 15 బ్యాచ్‌లకు ఇవ్వడం జరిగింది. ఈ కోర్సుల్లో శిక్షణ పొందిన 220 మందిలో 122 మంది గోద్రేజ్, ఐ.ఎఫ్.బి., శామ్‌సంగ్, వీడియోకాన్, ఎల్‌జి, వోల్టాస్ కంపెనీలలో ఉద్యోగం పొందినారు. మిగిలినవారు స్వంత షాపు లేదా ఇతర షాపులలో పనిచేయుచున్నారు. ఈ సంవత్సరం 18 మంది శిక్షణను పొందినారు.

**కుట్టు శిక్షణ – ఫిలింనగర్ :** **లబ్ధిదారులు : 23 మంది మహిళలు**

హైదరాబాద్ ఫిలింనగర్ జి.జె.ఎస్. నగర్‌లోని కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో చుట్టుప్రక్కల బస్తీలలోని పేద మహిళలు కుట్టు శిక్షణలో స్వయం ఉపాధిని పొందుతున్నారు.

- **సికింద్రాబాద్ – బాలాజీనగర్ – కుట్టుశిక్షణ :** **లబ్ధిదారులు : 15 మంది మహిళలు**

సికింద్రాబాద్‌లోని బాలాజీనగర్ బస్తీలోని మాధవ విద్యాలయం భవనంలో 240 మంది మహిళలకు 6 బ్యాచుల్లో వివిధ రకాలైన దుస్తులు కుట్టుటలో శిక్షణను ఇవ్వడం జరిగింది. వీరిలో చాలామంది స్వయం ఉపాధిగా బ్యాంకుల నుండి ఋణాలను పొంది, కుట్టు మిషన్‌ను ఇంటివద్దనే ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ సంవత్సరం 15 మంది కుట్టు శిక్షణను పొందారు.

- **కుట్టుశిక్షణ – చర్లపల్లి :** **లబ్ధిదారులు : 12 మంది మహిళలు**

హైదరాబాద్‌లోని చర్లపల్లిలో నవంబర్ మాసంలో ప్రారంభించడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా 12 మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించడం జరిగింది.

- **కూకట్‌పల్లి – కుట్టుశిక్షణ :** **లబ్ధిదారులు : 25 మంది మహిళలు**

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో 1995 సం॥రం నుండి మహిళా సాధికారితలో భాగంగా 2500 మంది మహిళలకు కుట్టుశిక్షణ, ఎంబ్రాయిడరీ, మగ్గంవర్క్, మిషన్ ఎంబ్రాయిడరీ మున్నగు విషయాలలో శిక్షణను ఇవ్వడం జరిగింది. వీరిలో చాలామంది స్వంతంగా కుట్టు శిక్షణ ద్వారా ఉపాధి పొందుచున్నారు. ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. 400 మంది ఇంటివద్దనే ఉండి, ఉపాధి పొందుచుండగా మిగతావారు వివిధ సంస్థల్లో పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం 15 మంది టైలరింగ్, 4గురు మగ్గం వర్క్‌లో శిక్షణ పొందారు. 10 మంది సెట్విన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

- **ఉచిత బోధనా తరగతులు : (Study Centers) : 15** **మొత్తం విద్యార్థులు : 180**

ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుచున్న సంచారజాతుల నిరుపేద విద్యార్థులకు సాయంత్రం 6 గం॥ల నుండి 8 గం॥ల వరకు ప్రతిరోజు 2 గం॥లపాటు చదివించడం, ఇంటిపని చేయించడం, వారికి చదువులో వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరుగుచున్నది. చదువుతోపాటు సంస్కారం, దేశభక్తి, మహాపురుషుల జీవిత చరిత్రలను తెలియజేయడం జరుగుచున్నది. ప్రతినెల రెండవ శనివారం అభ్యాసిక నిర్వహించుచున్న నిర్వాహకులకు ప్రశిక్షణనిచ్చి, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి జరుగుతున్నది.

- **కిశోరీ వికాస కేంద్రాలు : 245** **లబ్ధిదారులు : 3700**

కిశోరి వికాస్ 2005 సం॥రంలో ప్రారంభించబడింది. ఈ కిశోరి వికాస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుచున్న 12 నుండి 16 సం॥రాల వయస్సుగల బాలికలకు ప్రతిరోజు పాఠశాల తర్వాత రెండుగలంటలపాటు విద్య, వృత్తివిద్య, స్వీయరక్షణ, గృహవైద్యం, యోగ, సంస్కారం, దేశభక్తి మున్నగు విషయాలలో

శిక్షణను ఇవ్వడం జరుగుచున్నది. ఈ శిక్షణ ద్వారా బాలికలను ఉత్తమ మహిళలుగా తీర్చిదిద్దడం, చక్కటి కుటుంబ వ్యవస్థ, తద్వారా సుసంపన్న సమాజ నిర్మాణానికి కృషి చేయడం జరుగుచున్నది.

ఈ కిశోరి వికాస్ కేంద్రాలలో 230 మంది నిర్వాహకులు, 35 మంది పర్యవేక్షకులు, 14 మంది సమన్వయ కార్యకర్తలు 14 బస్తీల్లో, 47 గ్రామాల్లో మొత్తం 168 స్థలాల్లో నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ కేంద్రాలు కుటుంబ సమస్యల పరిష్కార సలహా కేంద్రాలుగా కూడా ఉపయోగపడుచున్నవి. కార్యకర్తలుగా పనిచేసినవారిలో 71 మంది యోగ సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేశారు. ముగ్గురు గురుకుల ఉపాధ్యాయులుగా, 23 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులుగా, 2 ఆశా వర్కర్లుగా, ముగ్గురు మహిళా కానిస్టేబుల్స్ అయ్యారు.

కరోనా లాక్‌డౌన్‌లో 158 ప్రదేశాలలో 2425 కుటుంబాలకు నిత్యావసరస వస్తువుల కిట్లను, 350 కుటుంబాలకు ఆర్థిక సహాయం, 650 ఆహార ప్యాకెట్లను, 1456 మాస్కులను పంపిణీ చేయటం జరిగింది. ప్రతిరోజు 239 కుటుంబాల నుండి 1035 మందితో ధ్యానం, ప్రాణాయామం నిర్వహించటం జరిగింది. 700 మంది బాలికలకు వివేకానంద ఫౌండేషన్ వారి సహకారంతో సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయటం జరిగింది. 70 మందికి 15 రోజులపాటు వ్యాపార నిర్వహణలో మెలకువల గురించి శిక్షణను సాక్షరతా యువ భారత్ వారి సహకారంతో నిర్వహించటం జరిగింది. 300 మంది కిశోరి వికాస్‌లో చదువుకునే బాలికలకు వాళ్ళు నిత్యం కోరుకునే షూ, స్కూల్ బ్యాగులు వంటివి .... సాఫ్ట్ కంపెనీ వారు సమకూర్చారు. రోగనిరోధక శక్తిని పెంచే హోమియో మందులను 31,460 కుటుంబాలలోని 1,55,000 మందికి కిశోరి వికాస్ కేంద్రాల ద్వారా పంపిణీ చేయటం జరిగింది.

| | |
|---|---|
| 185 స్థలాల్లో | 216 బాల సంస్కార్ కేంద్రాలు |
| | 039 తరణి వికాస్ కేంద్రాలు |
| ఇంటిబడి | 389 |

## ● ప్రభుత్వ వైద్యశాలల్లో సహాయతా కేంద్రాలు (Help Desks) : 6 లబ్ధిదారులు : 8,45,000

హైదరాబాద్ మహానగరంలోని ప్రముఖ ప్రభుత్వ వైద్యశాలలైన నిలోఫర్, కోఠి మెటర్నిటి, నాంపల్లి, వనస్థలిపురం రోగుల సహాయార్థం సహాయతా కేంద్రాలు (Help Desks) ఏర్పాటు చేయడమైనది. రోగులకు అవసరమైన సమాచారం అందించడం, నిరాశ్రితులకు స్వయంగా దగ్గరుండి వైద్యం చేయించడం జరుగుతోంది. ఔట్ పేషెంట్ విభాగంలో అవసరమైన సమాచారం అందించడంతోపాటు, చికిత్స పొందుచున్నవారి భయాందోళనలు దూరంచేసి వారికి అండగా వుండి ఆదరించడం జరుగుచున్నది.

## ● ఉచిత దుస్తుల పంపిణీ – బాలాజీనగర్ : లబ్ధిదారులు : 2500

చాలీ చాలని ఆదాయంతో మంచి దుస్తులు, శుభ్రమైన దుస్తులు ధరించడం కొందరికి తీరని కోరికే. అటువంటి వారి ఇంటిలో సంతోషాన్ని నింపటానికి సేవాభారతి మేడ్చల్ జిల్లా, షామీర్‌పేట మండలం, బాలాజీనగర్‌లోని మాధవ విద్యాలయం కేంద్రంగా ప్రతి బుధవారం నిరుపేదలకు ఉపయోగంలో ఉన్న మంచి దుస్తులను 2016 సం॥రం నుండి 2020 మార్చి వరకు 8000 మందికి పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రతి ఆదివారం బాలాజీనగర్ చుట్టుప్రక్కల పేదలున్న బస్తీలకు వెళ్ళి, మార్చి 31, 2020 వరకు 4000 మందికి మంచి దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.

## సంచార జాతులు :

సనాతన భారతీయ గ్రామీణకళలనే తమ వృత్తి, ప్రవృత్తిగా మార్చుకుని తమలోని బాధలను కడుపులోనే దాచుకుని, అందరి ముఖాలలో చిరునవ్వులను పంచుతూ సమాజంలో కీలకపాత్ర పోషించిన కళాకారులు. ఆటలు, పాటలు, పద్యాలు, విన్యాసాలు చేసినా ఎందరో మహాపురుషుల, పురాణ పురుషుల కథలను గానాలు చేసినా వినేవారు లేక, తమ గాథలను వినిపించుకునేవారు లేక, కూడు, గూడులేని, ఏ ఆలంబనకు నోచుకోని కడు దయనీయ హృదయవిదారకర పరిస్థితుల్లో ఆరుబయట బ్రతుకులు వెళ్ళదీస్తున్న సంచార జాతులు. వీరి దరికి ఏ ప్రభుత్వ పథకాలు రావు. వీరిని పట్టించుకునే అధికార్లు లేరు. ఈ సంచార జాతులలో బాలసంతు, భాగోతులు, బుర్రకథలు, దొమ్మరులు, గడ విన్యాసాలు, పాములాటలు, కాటికాపరులు, బుడబుక్కలు, గంగిరెద్దులు, మొండిబండలు, యక్షగానం, వీరనాట్యం మున్నగువారు. వీరిలో అక్షరాస్యత 5% కూడా లేదు. భారతదేశంలోని మొత్తం సంజార జాతుల్లో పధ్నాలుగు శాతం తెలంగాణలోనే ఉన్నాయి.

సేవాభారతి వీరిలో అక్షరాస్యత కొరకు 15 అభ్యాసిక కేంద్రాలను వీరి బస్తీల్లోనే నిర్వహిస్తున్నది. వీరి సమగ్ర అభివృద్ధికోసం సేవాభారతి వివిధ ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నది. కరోనా కారణంగా పూట గడవని సంచారజాతుల వారిని వాడవాడలా వెదికి వారికి నిత్యావసర వస్తువులను వితరణ చేయటం జరిగింది.

# 2020-21 సం॥ర కార్యక్రమ వివరాలు

* **ఏప్రిల్ 3** : తెలంగాణ ప్రాంతంలోని 900 గ్రామాల్లో, 400 పట్టణ మురికివాడల్లో, 5400 కుటుంబాలకు కోవిడ్ లాక్‌డౌన్ కారణంగా కిరాణా సరుకులు, 9500 మాస్కులు, సానిటైజర్స్ పంపిణీ చేయటం జరిగింది.

  సూర్యాపేట పట్టణంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి, పురపాలక సిబ్బందికి, చిరు వ్యాపారులకు సేవాభారతి కార్యకర్తల బృందం పులిహోర పొట్లాలు, మంచినీళ్ళు అందచేశారు. జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సంజీవరెడ్డి, పురపాలక కమీషనర్ శ్రీ రామాంజనేయ రెడ్డి సేవాభారతి అందిస్తున్న సేవలను అభినందించారు.

  సేవాభారతి నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిహెచ్ఎంసి మేయర్ శ్రీ బొంతు రామ్మోహన్ మరియు అధికార్లు సేవాభారతి నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రశంసాపత్రాన్ని సేవాభారతి సంఘటనా కార్యదర్శి శ్రీ వాసుకు అందచేశారు.

* **ఏప్రిల్ -6** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత పాల్వంచ, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, శ్రీకాకుళం (ఆం.ప్ర.) లోని వలస కార్మికులకు మున్సిపల్ కమీషనర్, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ గార్లతో 60 కుటుంబాల వారికి నిత్యావసర వస్తువులను సేవాభారతి పంపిణీ చేసింది.

  మహబూబాబాద్ తొర్రూరులో జిల్లా సేవాభారతి ఆధ్వర్యంలో 60 మంది వలస కార్మిక కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నగేష్ పాల్గొన్నారు.

  తెలంగాణలోని 33 జిల్లాల్లో 405 కేంద్రాలలో 24,659 మందికి నిత్యావసర కిట్లు, 10,709 మందికి ఆహార పొట్లాలు, 8,000 మాస్కులు, 5,500 సానిటైజర్స్, 3,000 గ్లౌజులు, 1,000 పి.పి.ఇ. కిట్లు మరియు సబ్బులు సేవాభారతి ద్వారా పంపిణీ చేయటం జరిగింది.

* **ఏప్రిల్-7** : హైదరాబాద్‌లోని పురానాపూల్ నందు 200 మంది పోలీసు కానిస్టేబుల్ శిక్షార్థులకు సేవాభారతి ద్వారా మాస్కులు, సానిటైజర్స్ పంపిణీ చేయటం జరిగింది.

* **ఏప్రిల్-9** : సంగారెడ్డి సదాశివపేటలో మున్సిపర్ కార్మికులకు అరటిపండ్లు సేవాభారతి ద్వారా పంపిణీ చేయటం జరిగింది.

  లాక్‌డౌన్ కారణంగా చత్తీస్‌ఘడ్ నుండి వచ్చి ఇబ్బందులు పడుచున్న వలస కార్మికులకు గుర్తించి హన్మకొండలోని హయగ్రీవాచారి మైదానంలో 60 కుటుంబాలకు సేవాభారతి నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేయటం జరిగింది.

హైదబాదాద్ మహానగర్‌లోని మాణికేశ్వరనగర్, ఉస్మానియా యూనివర్సిటీ, వాల్మీకి నగర్, బోయిగూడ, నేరేడ్‌మెట్‌లోని సంతారజాతులైన పూసల, సవరాల 30 కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను సేవాభారతి పంపిణీ చేయటం జరిగింది.

* **ఏప్రిల్–10** : సేవాభారతి ద్వారా లాక్‌డౌన్ కారణంగా వివిధ శరీర రుగ్మతలతో బాధపడుతున్న వారికి నిపుణులైన 48 మంది డాక్టర్లతో టెలీ మెడిసిన్ సౌకర్యం ఏర్పాటుచేయడమైనది.

  నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో పోలీస్ సిబ్బందికి డి.ఎస్.పి. కార్యాలయంలో డి.ఎస్.పి.నర్సింగరావుగారి ద్వారా సేవాభారతి మాస్కులు పంపిణీ చేయడం జరిగింది

* **ఏప్రిల్–12** : కరోనా వ్యాధి బారినపడిన వారికి తెలంగాణ ప్రాంతంలో సేవలు అందిస్తున్న ప్రముఖ గాంధీ ఆసుపత్రి – సికింద్రాబాద్‌ను క్రిమిరహిత టన్నెల్ డిస్‌ఇన్‌ఫెక్షన్‌ను సేవాభారతి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో సేవాభారతి అధ్యక్షులు శ్రీ దుందురపు దుర్గారెడ్డి గాంధీ హాస్పిటల్ సూపరిండెంటెంట్ డా॥శ్రవణ్‌కుమార్ ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

* **ఏప్రిల్–16** : సేవాభారతి ద్వారా ఏప్రిల్ 15 లోగా 98,849 ఆహారపొట్లాలు, 14,790 నిత్యావసర వస్తువుల కిట్లు, 30,975 మాస్కులు, 6,333 సానిటైజర్స్, 1,110 పి.పి.ఇ. కిట్లు, 997 గ్లౌజులు, డిస్‌ఇన్‌ఫెక్టివ్స్ టన్నెల్స్–3, సంచారజాతుల 4,541 మందికి నిత్యావసర వస్తువుల కిట్లు మొత్తం 2,61, 219 కుటుంబాలకు సేవాభారతి ద్వారా లబ్ది చేకూర్చటం జరిగింది.

* **ఏప్రిల్–17** : నిర్మల్ జిల్లా భైంసా పట్టణ పరిసర 12 కి.మీ. గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నిరంతరం మందులు అవసరం. లాక్‌డౌన్ కారణంగా రవాణా సౌకర్యాలు లేక స్థానికంగా మెడికల్ షాలులు లేకపోవటం చేత చాలా ఇబ్బందులకు గురి అవుచున్నారు. సేవాభారతి ధన్వంతరి కార్యకర్తలకు డాక్టర్ మందుల చీటీని వాట్సప్ ద్వారా పంపిస్తే వారికి సకాలంలో మందులు అందించి వారికి ఉపశమనం కలిగించారు.

* **ఏప్రిల్–18** : నిజామాబాద్ జిల్లా బాన్సువాడలోని 60 నిరుపేద కుటుంబాలకు 15 రోజులకు సరిపడా నిత్యావసర వస్తువుల కిట్లను బాన్సువాడ పోలీస్ డి.ఎస్.పి. శ్రీ ఎస్.దామోదర్ రెడ్డిగారి ద్వారా సేవాభారతి పంపిణీ చేసింది.

* **ఏప్రిల్–25** : జనగామ జిల్లా రఘునాథపల్లె సమీపంలోని కాంచనపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలోని 60 మంది వృద్ధులకు ప్రతిరోజు ఆహారం; కిషన్‌పూర్ గ్రామంలోని నిరుపేదలకు నిత్యావసర వస్తువుల కిట్లు, కూరగాయలు పంపిణీ చేయటం జరిగింది.

  కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలోని మొత్తం ఆరోగ్య సిబ్బందిని శాలువాలలతో సత్కరించి, వారికి నిత్యావసర వస్తువుల కిట్లను సేవాభారతి పంపిణీ చేసింది.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డా॥వరుణ్‌కుమార్, జాతీయ విపత్తు జిల్లా సమన్వయ అధికారి శ్రీ సతీష్ ఖండేల్వాల్ పాల్గొన్నారు.

*** ఏప్రిల్–27** : ములుగు జిల్లా ఏటూరు నాగారంలో 25 నిరుపేద కుటుంబాలకు సేవాభారతి ద్వారా నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేయటం జరిగింది.

హైదరాబాద్ మహానగరంలోని బి.డి.ఎల్. భానూరు, పాశమైలారం, పారిశ్రామిక వాడల్లోని వివిధ రాష్ట్రాలు, వివిధ జిల్లాల నుండి వచ్చిన 47 వలస కార్మిక కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను లాక్‌డౌన్ సందర్భంగా సేవాభారతి పంపిణీ చేయటం జరిగింది.

మహబూబ్‌నగర్‌లోని మోతీనగర్, న్యూ మోతీనగర్, వీరన్నపేట బస్తీల్లోని 73 నిరుపేద కుటుంబాల వారికి నిత్యావసర వస్తువుల కిట్లను వితరణ చేయటం జరిగింది.

*** ఏప్రిల్–30** : సేవాభారతి మరియు లలిత బ్లూమ్ ఫీల్డ్ విల్లా సంయుక్తంగా 300 నిత్యావసర వస్తువుల కిట్లను హైదరాబాద్‌లోని గౌలిదొడ్డి మధురానగర్, సాయి వైభవ్ నగర్, ల్యాంకో హిల్స్, చింతలబస్తీ, సిద్ధిఖీనగర్, మాధాపూర్, కేర్ బంజారా బస్తీల్లోని పేద కుటుంబాల వారికి వితరణ చేయటం జరిగింది.

లైన్స్ క్లబ్, హెచ్.ఎస్.బి.సి. వారి సౌజన్యంలో హైదరాబాద్‌లోని సీతారాంబాగ్‌లోని 419 ఆహారపొట్లాలు, బిస్కట్లు, ఇతర తినుబండారాలు సేవాభారతి అందచేయటం జరిగింది.

*** మే–1** : కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు ఫణంగా పెట్టి సేవలు అందిస్తున్న ఆరోగ్య సిబ్బందికి, పోలీస్ శాఖకు మరియు పారిశుద్ధ్య కార్మికులను సేవాభారతి–ఖమ్మం సన్మానం చేశారు.

*** మే–3** హైదరాబాద్ బేగంబజారులో విశేష సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను, ఆశావర్కర్లను సన్మానించి, నిత్యావసర వస్తువుల కిట్లను సేవాభారతి అందించారు.

*** మే–5** కర్నూలు జిల్లా నుండి వచ్చిన వలస కార్మికుల కుటుంబాలకు జవహర్ నగర్, సికింద్రాబాద్‌లో 100 రోజులకు సరిపడా నిత్యావసర వస్తువుల కిట్లు సేవాభారతి అందచేయటం జరిగింది.

మంచిర్యాల జిల్లాలోని 8,984 కుటుంబాలకు, 44 ప్రదేశాలలో 2,246 నిత్యావసర కిట్లు, 1500 మందికి తినుబండారాలు, 1,852 భోజనాలు, 300 సానిటైజర్స్, 3,000 మాస్కులు గత నెల 15 రోజులుగా సేవాభారతి, మంచిర్యాల్ పంపిణీ చేసింది.

*** మే–13** : సికింద్రాబాద్ మల్కాజిగిరిలోని బుడగజంగాలు, పోచమ్మలు, గంగిరెద్దుల వారు వంటి సంచారజాతికి చెందిన 2,500 కుటుంబాల వారికి సేవాభారతి కార్యకర్తలు అడుగడుగు గాలించి నిత్యావసర వస్తువుల కిట్లను అందచేయటం జరిగింది.

హైదరాబాద్ – బాగ్ అంబర్‌పేటలోని వాల్మీకి సమాజ్‌కు చెందిన 42 కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను క్షేత్ర ధర్మజాగరణ ప్రముఖ్ శ్రీ ఆలె శ్యామ్‌కుమార్ గారి ద్వారా సేవాభారతి పంపిణీ చేయటం జరిగింది.

* **మే-15** : 9 రకాల వస్తువులతో కూడిన నిత్యావసర వస్తువుల 850 కిట్లను మేడ్చల్ జిల్లా బి.జె.ఆర్. నగర్, శాంతినగర్, గబ్బిలాలపేట, జవహర్ నగర్‌లోని పేద కుటుంబాల వారికి కె.ఎల్.ఎన్. ట్రస్టు ఛైర్మన్ శ్రీ ప్రేమ్‌కిషన్ సౌజన్యంతో సేవాభారతి పంపిణీ చేయటం జరిగింది.

  పైన ప్రళయకాల రుద్రునివలె సూర్యుని మంట, పేదరికపు ఖాళీ కడుపుల ఆకలిమంట, క్రింద ప్రచండ రవికిరణాలతో వేడెక్కిన భూతాపపు మంట, నెత్తిన బిస్తరు, చంకన బిడ్డతో అలుపెరుగని పయనం ఏ మంట ఆపలేదు నా జన్మభూమి వైపు నడకను.

* **మే-21** : ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, బీహార్, ఒరిస్సా వలస కార్మికుల కొరకు మేడ్చల్ నుండి గత నాలుగు రోజులుగా ప్రతి బస్తీలో 50 మంది చొప్పున రోజుకు పది బస్సులను ఏర్పాటు చేసింది. సేవాభారతి ఉచిత బస్సు సౌకర్యంతోపాటు 1000 ఆహారపొట్లాలు, మంచినీరు, బిస్కట్లు, పండ్లు అందచేశారు.

* **మే-22** : హైదరాబాద్ నుండి శ్రీకాకుళం 2 బస్సులను సేవాభారతి ప్రముఖ నటుడు శ్రీ మంచు మనోజ్ ద్వారా ఏర్పాటుచేశారు.

* **జూన్-6** : పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి సహకారంతో హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లోని జి.జె.ఎస్. నగర్‌లో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడమైనది.

* **జూన్-19** : మహబూబ్‌నగర్ పట్టణంలోని వివిధ బస్తీల్లో కరోనా వైరస్ వ్యాప్తిని ఎదుర్కొని రోగ నిరోధక శక్తిని పెంచే ఆయుష్ మంత్రిత్వ శాఖచే ధృవీకరించబడిన హోమియో మందును 310 కుటుంబాలకు సేవాభారతి ద్వారా పంపిణీ చేయడమైనది.

* **జూన్-21** : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతపూర్, మధురానగర్‌లో 58 మందితో యోగా ప్రదర్శనలు చేయటం జరిగింది.

  216 కిశోరి వికాసే కేంద్రాలలో 67,900 మందితో యోగా దినోత్సవం ఘనంగా జరుపుకోవటం జరిగింది.

* **జూన్-22** : సేవాభారతి మార్గదర్శనంలోని వివిధ ఆవాసాలలోని చదువుచున్న 59 మంది ఎస్.ఎస్.సి. విద్యార్థుల్లో 21 మంది 10/10 జి.పి.ఏ. సాధించారు. 21 మంది 9.00 నుంచి 9.9 జి.పి.ఏ. సాధించారు. మిగతావారు 7.7 లోపు సాధించారు. 240 మంది కిశోరి బాలికలు ఎస్.ఎస్.సి. పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 54 మంది 10 జి.పి.ఏ., 80 మంది 9.00 నుంచి 9.9 జి.పి.ఏ. సాధించారు.

  రోగ నిరోధక శక్తిని పెంచే ఆయుష్ మంత్రిత్వ శాఖచే సిఫార్సు చేయబడిన హోమియో మందును మహబూబ్‌నగర్‌లోని కుర్వినిశెట్టి కాలనీలోని వారికి 500 డోసులు సేవాభారతి ద్వారా పంపిణీ చేయటం జరిగింది.

* జూలై-25 : కరోనా సోకి హోం ఐసోలేషన్‌లో ఉండి, మందుల ద్వారా తగ్గించుకునే అవకాశం ఉన్న వారికి సేవాభారతి 60 మంది వైద్యులతో కోవిడ్ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడమైనది. హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం. 040-48210101. ఈ నెంబర్‌కు ఫోన్ చేసిన వారికి కాల్స్‌ను వైద్యునికి కలుపుతారు. వారు ఇచ్చిన సలహాలు సూచనలను రికార్డు చేసి వారికి అనవసరమైన మెడికల్ కిట్, దీంతోపాటు జ్వరమానిని ఆక్సీమీటర్ ఇస్తారు. వారి స్థితిని బట్టి ప్రతిరోజు వారికి ఫోన్ చేసి ఐ.సి.ఎం.ఆర్. సూచనల మేరకు మందుల వాడకం, యోగ, ఆహారం, మానసిక నిపుణులతో కౌన్సిలింగ్, ప్రతిరోజు ప్రాణాయామం మున్నగునవి టెలి కన్సల్‌టెంట్స్, టెలి కౌన్సిలింగ్ ఉటుంది. ఈ సేవలు వారం రోజులలో తెలంగాణ ప్రాంతం అంతటా విస్తరించటానికి ప్రణాళిక రూపొందించటం జరుగుతున్నది.

* జూలై-30 : గత మూడు నెలలుగా గాంధీ ఆసుపత్రిలో కోవిడ్ బాధితులకు సేవలు అందిస్తున్న ఔట్ సోర్సింగ్, నాల్గవ తరగతి సిబ్బందికి వసతి, మూడు రోజుల ఆహార సదుపాయం కలుగచేసింది.

* సెప్టెంబర్ : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వాస్తవ్యులు శ్రీ కోలా బుచ్చిలింగం మరియు వారి కుటుంబసభ్యులు బహూకరించిన అంబులెన్స్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సరియైన సౌకర్యం లేని మారుమూల గిరిజన కుటుంబాల వైద్య, ఆరోగ్య సేవల కోసం సేవాభారతి వినియోగిస్తున్నది.

* డిశంబర్-6 : హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీమతి & శ్రీ గోవిందరావుగారి సౌజన్యంతో ఒక లక్ష విలువచేసే 20 సెల్‌ఫోన్లను పేద విద్యార్థుల ఆన్‌లైన్ తరగతుల కోసం వితరణ చేయటం జరిగింది.

* డిశంబర్-22 : మేడ్చల్ జిల్లా బాలాజీనగర్‌లో ఉచితంగా విద్యను అందిస్తున్న మాధవ విద్యాలయానికి సేవాభారతి నూతనంగా భవన నిర్మాణమునకు భూమి పూజ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ డిప్యూటీ మేయర్ శ్రీ రెడ్డిశెట్టి శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ శ్రీ రాజేంద్ర, సేవాభారతి అధ్యక్షులు శ్రీ దూదురపు దుర్గారెడ్డి, కార్యదర్శి శ్రీ ప్రభల రామ్మూర్తి మరియు ఆర్.ఎస్.ఎస్. క్షేత్ర సేవా ప్రముఖ్ శ్రీ ఎక్కా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

* డిశంబర్-27 : కరీంనగర్ ఆరేపల్లి డివిజన్‌లోని రాజేశ్వరీ కాలనీలో సేవాభారతి ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. ఈ శిబిరంలో ప్రముఖ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టి) వైద్య నిపుణులు డా॥రమణాచారి, చర్మవ్యాధి నిపుణులు డా॥రమేష్, డా॥వివేక్ గార్లు వారివారి సిబ్బందితో పాల్గొని 93 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా వైద్య సలహాలు, మందులు అందించారు.

**2021...**

* జనవరి-1,2 : జనవరి 1, 2 తేదీలలో సేవాభారతి పూర్తి సమయ కార్యకర్తల సమావేశాలు హైదరాబాద్ మౌలాలిలోని వాత్సల్యసింధు నిరాశ్రిత బాలుర వసతి గృహాలలో నిర్వహించబడినవి. ఈ సమావేశాలలో వివిధ ఆవాసాల ఆవాస ప్రముఖులు, పాఠశాలల ప్రధానాచార్యులు, ఇతర

పూర్తి సమయ కార్యకర్తలు మొత్తం 45 మంది పాల్గొన్నారు. కోవిడ్ కారణంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులు వల్ల చదువులు, భవిష్యత్ ప్రణాళిక, అనుసరించవలసిన విధి విధానాల గురించి సమగ్రంగా సమావేశాలు నిర్వహించటం జరిగింది.

*** జనవరి-30** : హైదరాబాద్ షేక్‌పేట్‌లోని ఎం.జి.నగర్‌లో సేవాభారతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. ప్రముఖ వైద్యులు డా॥యాదగిరి మరియు ఇతర నర్సింగ్, టెక్నికల్ సిబ్బంది ఎం.జి.నగర్, అంబేద్కర్ నగర్ నుండి వచ్చిన 63 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటం జరిగింది.

*** ఫిబ్రవరి** : Freedom Oil ను కరోనా దృష్ట్యా ఈ పర్యాయం మూడు విధాలుగా నిర్వహించాలని నిర్ణయం చేయటం జరిగింది. 1 నుండి 14వ తేదీ వరకు, 7 నుండి 21 వరకు ప్రధాన స్టేడియంలో కరోనా దృష్ట్యా నిబంధనల మేరకు పరిమిత సంఖ్యలో నిర్వహించాలని నిర్ణయం చేయటం జరిగింది.

*** ఫిబ్రవరి-5** : నయీ దిశ మంచిర్యాల్‌లో ప్రారంభం : ఆర్మీ రిక్రూట్‌మెంట్ కొరకు సన్నద్ధుల శిక్షణా కేంద్రాన్ని మంచిర్యాల్‌లోని గోదావరి రోడ్డులో ఏకలవ్య ఆశ్రమం - సేవాభారతితో ప్రారంభించటం జరిగింది. శిక్షణ కొరకు 300 మంది రాగా వారిలో 130 మందిని ఎంపిక చేయటం జరిగింది. కోవిడ్ నిబంధనల కారణంగా వసతి సౌకర్యం లేకపోవటంతో 65 మంది ప్రతిరోజు శారీరిక శిక్షణకు హాజరు అవుతున్నారు. వీరికి రిటైర్డ్ కల్నల్ భాస్కర రెడ్డి, శ్రీ గురజాల ప్రభాకరరావు గార్ల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వటం జరిగింది.

*** మార్చి-5** : మంచిర్యాలలో 5కె రన్ సేవాభారతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఆశ్రమం అధ్యక్షులు శ్రీ లక్ష్మీనారాయణ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ శ్రీమతి సరోజ, మున్సిపల్ కమీషనర్ శ్రీమతి స్వరూపా రాణి, మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ రన్‌లో ప్రథమ, ద్వితీయ స్థానంలో వచ్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మహిళా సాధికారతతోపాటు స్థానిక ఎన్.టి.ఆర్. నగర్‌కు చెందిన బాలిక అనన్య సహాయార్థం దీనిని నిర్వహించటం జరిగింది.

*** మార్చి-7** : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని బొల్లారంలోని ఇందిరా పార్కు దగ్గర ఎన్.టి.ఆర్. స్టేడియంలో రన్ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి రచన, శ్రీమతి సుహాసిని, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. సైనిక్‌పురిలో 543 మందితో రన్‌ను నిర్వహించటం జరిగింది. వరంగల్‌లో నిర్వహించిన రన్‌లో 250 మంది పాల్గొన్నారు.

*** మార్చి-21** : గచ్చిబౌలి స్టేడియంలో 5వ విడత రన్‌ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె.లక్ష్మణ్‌గారు జెండా ఊపి ప్రారంభించారు. 1500 మందితో 5కె, 10కె, 21కె విభాగాలలో రన్‌ను నిర్వహించటం జరిగింది. వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీల ముఖ్య అధికారులు పాల్గొన్నారు. 240

మంది కిశోరి వికాస్ బాలికలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ మూడు విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో వచ్చిన వారికి బహుమతులు ప్రదానం చేయటం జరిగింది.

***మార్చి-24** : భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలం కందిపాడులో గొత్తికోయల కుటుంబాల కొరకు సేవాభారతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. ఈ శిబిరంలో 46 గిరిజన కుటుంబాలకు చెందిన 120 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది. ఈ వైద్య శిబిరంలో డా॥నాగేంద్ర ప్రసాద్, డా॥చింత సత్యనారాయణ, డా॥పెద్దాడ, డా॥వెంకటేశ్వర్, శ్రీ జి.ఎన్.పి.కాంత్, సేవాభారతి నుండి మునీశ్వర్, కీర్తి సురేష్, మైనేని పద్మజ పాల్గొన్నారు.

## // భారత్ మాతాకీ జయ్ //